నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,17 ఆగస్టు 2024

రుడా ప్లానింగ్ ఆఫీసర్‌కి పురస్కారం

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ ప్రతినిధి : రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) లో ప్లానింగ్ ఆఫీసర్ ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు. రుడాలో పనిచేస్తున్న గుండాల కోటయ్య రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో విశిష్టమైన సేవలు అందించారు. రుడాకు మంచి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆయనకు అందజేశారు. రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా కోటయ్య 2023-24 సంవత్సరానికి గాను ఉత్తమ పురస్కారం కింద ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి, రుడా వైస్ చైర్మన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా అభినందించారు. కోటయ్యను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని రుడావైస్ చైర్మన్ బాలస్వామి సంస్థ అధికారులకు, సిబ్బందికి సూచించారు. రుడా పరిధిలోని లైసెన్స్ ఇంజనీర్లు సిపిఓ కోటయ్యను అభినందించారు.

నిరుపేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం

- అన్న క్యాంటీన్లలో ఎంతమందికైనా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : నిరుపేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురం లోని పాత బస్టాండు సెంటర్ వద్ద అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి మంత్రి అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం మంత్రి ఎంపీ కలెక్టర్ స్వయంగా అక్కడికి వచ్చిన వారికి అల్పాహారం వడ్డించారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం 100 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభమయ్యాయని దానిలో భాగంగా రామచంద్రపురం పాత బస్టాండ్ సెంటర్ వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ అన్న క్యాంటీన్లలో సుమారు 350 మందికి ప్రతిరోజు పూటకి కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, మధ్యాహ్నం సాయంత్రం నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఒకవేళ తాకిడి ఎక్కువయ్యి ఎక్కువ మంది వచ్చినా అందరికీ భోజనం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలకు, వలస కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు ప్రతిరోజు అల్పాహారం భోజనం అందుబాటులో ఉంచుతామన్నారు.పేదలకు అన్నం పెట్టే దిశగా ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీలు నెరవేరుస్తూ అన్న క్యాంటీన్ పునః ప్రారంభించిందని వారానికి రెండు మూడు రోజులు మంత్రి కూడా అన్నా క్యాంటీన్లో నాణ్యతను ధ్రువీకరించడానికి అల్పాహారం భోజనం చేస్తానని తెలిపారు. ప్రస్తుతం 100 అన్న క్యాంటీన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామని త్వరలో మరో 75 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని మంత్రి పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ల లో ఉదయం అల్పాహారం రెండుపూట్ల భోజనం సరఫరా, క్యాంటీన్ల నిర్వహణ, విద్యుత్ టెలిఫోన్ బిల్లులు సిబ్బంది జీతాలకు తదితరాలకి సుమారుగా రోజుకు ఒక వ్యక్తికి 90 రూపాయలు ఖర్చవుతుందని.. కానీ ప్రభుత్వం 15 రూపాయలకే ప్రతిరోజు ఆహార అందిస్తుందని.. మిగతా 75 రూపాయలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ భోజనం లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు 2014 -19లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రారం భించి ందని కానీ గత ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ కొనసాగించలేదని నిరుపేదలు వలస కార్మికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో అన్నా క్యాంటీన్‌ని పునః ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వంద అన్నా క్యాంటీన్లను ఇప్పటివరకు ప్రారంభించా మన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నా క్యాంటీన్లో ఎవరైనా భోజనం చేయొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, రామచంద్రపురం ఆర్డీవో సుధాసాగర్, రామచంద్రపురం మున్సిపల్ వైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కడియాల రాఘవన్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నండూరి ఫణి కుమార్,క్యాంటీన్ల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు రామ్ చరణ్ గిఫ్ట్.. పిఠాపురంలో అపోలో ఆసుపత్రి..!

- పిఠాపురాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన రాంచరణ్, వరుణ్ తేజ్
- ఆసుపత్రి నిర్మాణం కోసం ఇప్పటికే అక్కడ 10 ఎకరాలు కొనుగోలు ..!
- పిఠాపురం ప్రజలకు చేరువకానున్న అత్యంత అధునాతన వైద్య సేవలు

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో: జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు టాలీవుడ్ ప్రముఖ నటుడు రామ్‌చరణ్ అద్భుతమైన గిఫ్ట్ ఇవ్వబోతున్నట్టు తెలిసింది. పవన్‌ను గెలిపించిన పిఠాపురంలో మల్టీ స్పెషాలిటీ హంగులతో అపోలో ఆసుపత్రిని నిర్మించబోతున్నట్టు సమాచారం. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ జనరల్ మేనేజర్ రవణం స్వామినాయుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని బయటపెట్టారు. పవన్ కల్యాణ్‌కు రామ్‌చరణ్ ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే పిఠాపురంలో అపోలో ఆసుపత్రి నిర్మించబోతున్నట్టు ఆయన వెల్లడించారు. ఇందుకోసం రామ్‌చరణ్, ఉపాసన దంపతులు అక్కడ పది ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఆయన ఆ విషయం చెప్పగానే అది కాస్తా సోషల్ మీడియాకెక్కి వైరల్ అయింది. ఈ విషయానికి సంబంధించి మరిన్ని వివరాలు అందాల్సి ఉంది. అయితే, పిఠాపురానికి అపోలో ఆసుపత్రి రాబోతోందని తెలియగానే పవన్ అభిమానులుతమఆనందాన్నిసోషల్‌మీడియాలో పంచుకుంటున్నారు. ఎన్నికల సమయంలో పవన్ కోసం ప్రచారం చేసిన వరుణ్ తేజ్ కూడా పిఠాపురం నియోజకవర్గాన్నిఎవరూఊహించనంతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇప్పుడు అందుకుఅపోలో ఆసుపత్రి నిర్మాణంతో బీజం పడబోతోంది. పిఠాపురంలో అపోలోఆసుపత్రి అందుబాటు లోకి వస్తే ఆ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంది.

బోట్ క్లబ్ అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే నానాజీ

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : బోటు క్లబ్ ఉద్యానవనాన్ని ఆహ్లాదకరంగా, ఎంతో సౌకర్యవంతంగా ఉండేందుకు కృషి చేస్తానని కాకినాడ గ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. బోట్ క్లబ్ ఉద్యానవనంలో అన్న క్యాంటీన్ ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానాజీని, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు లను వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో కలిసి పార్క్ లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా వారు పార్కును సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. పార్కులో చెత్తాచెదారం బాగా పేరుకుపోయిందని, విద్యుత్ దీపాలు వెలగడం లేదని, వాకింగ్ ట్రాక్ చిన్న వర్షానికి బురదతో ఉంటుందని ... ఇలా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పార్కు ఆవరణలో ఉన్న సామాజిక భవనంలో 2011 నుండి తమ వాకర్స సంఘం గ్రంథాలయం నిర్వహించడంతోపాటు ప్రతి ఆదివారం ఉదయం 6 గంటలకు మధుమేహ రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు, బిపి పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రముఖ వైద్యులచే ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించేవారమని అన్నారు .నగర పాలక సంస్థ సిబ్బంది దానికి తాళం వేయడంతో సేవా కార్యక్రవ్రాలు నిలిచిపోయాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ బోట్ క్లబ్ ఉద్యానవనానికి స్మార్ట్ సిటీ నిధులు రూ.8.25 కోట్లు ఖర్చు చేశారని కానీ ఏ విధమైన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. సెక్యూరిటీ, పారిశుధ్య నిర్వహణకు టెండర్ వేసిన వారిని తక్షణం విధుల్లో చేరడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉద్యానవనంలో బెంచీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ దీపాలను తక్షణం మరమ్మతులు చేయించాలని అధికారులను కోరారు. సామాజిక భవనంలో గ్రంథాలయ నిర్వహణకు, ఆరోగ్య అవగాహన సదస్సులు వంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాకర్స సంఘానికి ఆ భవనాన్ని అప్పగించాలని అధికారులను కోరారు. సంఘ కార్యదర్శి దాసరి శ్రీధర్, పోతుల వెంకటరమణ, వెంకట రావు, పోతుల బాబురావు, తుమ్మలపల్లి వాసు తదితర వాకర్స్ పాల్గొన్నారు.

అనుకున్న లక్ష్యానికి చేరువ కావాలి

- మెప్మా అధికారులతో కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరు చేసే రుణాలు మరియు వీధి వ్యాపారులు, చిన్న తరహా వ్యాపారాలు చేసుకునే వారికి పీఎం స్వనిధి పథకం ద్వారా అందజేసే రుణాల లక్ష్యాన్ని పూర్తి చేసేలా చూడాలని మెప్మా అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. శుక్రవారం కమిషనర్ తన ఛాంబర్‌లో మెప్మా అధికారులతో పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహిళా స్వయం సహాయక సంఘాలకు సంఘాలకు అందజేయాల్సిన రుణ లక్ష్యాలపై చర్చించారు. బ్యాంకు లింకేజీకి సంబంధించి ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి వెయ్యి సంఘాలకు రూ.40 కోట్ల లక్ష్యం కాగా, ఆగస్టు 2024 నాటికి 362 సంఘాలకు రూ.41.41 కోట్ల లక్ష్యానికి చేరుకున్నామని మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా హెడ్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్, ఇన్చార్జి టీపీఆర్ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ద్వారంపూడి అక్రమాలపై చర్యలు చేపట్టాలి

- ఎస్పీకి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలు ఆకృత్యాలకు దిగారని వారిపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్కు వినతి పత్రం అందించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విక్రమ్ పాటిల్కు వినతి పత్రం అందించి గడచిన ఐదేళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అతని అనుచరులు చేసిన ఆకృత్యాలు దౌర్జన్యాలపై తెలియజేశారు. అనంతరం వనమాడి జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ 2020 జనవరిలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి బాలాజీ చెరువు సెంటర్లో జరిగిన ఒక సభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్‌పై పరుష పదజాలంతో అనవసర వ్యాఖ్యలు చేశారన్నారు. దీనిపై తాము అప్పుడు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే 2021 అక్టోబర్లో జిల్లా టీడీపీ కార్యాలయంలో సమావేశం జరుగుతుండగా ద్వారంపూడి మనుషులు, రౌడీషీటర్లు, వాళ్ళ అనుచరులు గుంపులుగా వచ్చి తమ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమ్మారెడ్డి పట్టాభితో పాటు పలువురు నాయకులపై దాడి చేసి విధ్వంసం చేయించారన్నారు. చర్యలు తీసుకోవాలని అప్పుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అలాగే 2019 నవంబర్లో సంజయ్ నగర్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన మూడు ఇల్లులను ద్వారంపూడి మనుషులు సుమారు పదిమంది వచ్చి జెసిబితో కూల్చి ధ్వంసం చేశారన్నారు. వారిని అరెస్ట్ చేయాలని పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్లేదన్నారు. అలాగే కాకినాడ సినిమా రోడ్లో ఉన్న సంత చెరువు వద్ద కౌన్సిల్ తీర్మానం చేసి దివంగత నేత ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయగా 2023లో ద్వారంపూడి అతని అనుచరులు జొన్నాడ చినబాబు, సుంకర విద్యాసాగర్, మల్లిపాముల గణపతి, బల్ల సూరిబాబు, బొందు దీపక్ వంటి రౌడీషీటర్లు, దుండగులు కలిసి ఎన్టీఆర్ విగ్రహాన్ని కూల్చే ప్రయత్నం చేయగా తమకు తెలిసి అడ్డుపడితే అర్ధరాత్రి దౌర్జన్యంగా వేరే చోటికి మార్చారన్నారు. ఎన్టీఆర్ విగ్రహ అవమానం చేసిన ద్వారంపూడి వాళ్ళ అనుచరులపై ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని చెప్పారు. ఈ అక్రమాలకు, దౌర్జన్యాలకు సంబంధించిన ఆధారాలను, వీడియో క్లిప్పింగ్లను, పత్రికా ప్రతులను, పెన్ డ్రైవ్ ద్వారా జిల్లా ఎస్పీకి అందించినట్లు ఎమ్మెల్యే వనమాడి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు ఒమ్మి బాలాజీ, బోళ్ళ కృష్ణమోహన్, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం అమరులు త్యాగాలు మరువరానివి -ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : భారత దేశ స్వాతంత్రం కోసం స్వతంత్ర ఉద్యమ పోరాటంలో అమరులైన వారి త్యాగాలు మరో రానివని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సామర్లకోట పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ మరియు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే చినరాజప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ వారి దాస్య సుంకలాల నుండి బయటకు రావడానికి సుమారు 200 ఏళ్ళు పట్టిందని అన్నారు. భారతీయులు అనేక పోరాటాలు చేసి తమ ప్రాణాలను త్యాగం చేసిన కారణంగానే మన దేశాన్ని స్వతంత్ర లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు అడబాల కుమారస్వామి టిడిపి నాయకులు కంటే జగదీష్ మోహన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ బడుగు శ్రీకాంత్ బలుసు వాసు నిమ్మకాయ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సామర్లకోట ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు.. అనంతరం పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజస్..గోకిన సునేత్రా దేవి..కౌన్సిలర్లు నేతల హరిబాబు..పాగా సురేష్.కుమార్.. స్వయంబురపు వీరభద్రరావు..మున్సిపల్ కమీషనర్ రామారావు విద్యార్థులు పాల్గొన్నారు.. అలాగే తాసీల్దార్ కార్యాలయం వద్ద తాసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి..ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ..బొబ్బరాడ సత్తిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే రైల్వే స్టేషన్ వద్ద రైల్వే ఎస్ ఎస్. రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్యాంసుందర్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వై శివరామకృష్ణయ్య పీ పుల్లయ్య తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మండల పరిషత్ సిబ్బంది స్కూల్ విద్యార్థులు ఎంఆర్సి స్టాప్ పాల్గొన్నారు. సామర్లకోట అర్థం మరియు మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రతీ ఒక్కరికీ పూజఫలం దక్కాలి

- వరలక్ష్మీ వ్రతమాచరించిన మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : జగన్మాత అయిన శ్రీ మహాలక్ష్మి దేవి కరుణ ఉంటే ప్రతికుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందన్న భావన మొదటి నుండి తెలుగు ప్రజల్లో ఉన్న కారణంగానే విష్ణువుకి అత్యంత ప్రీతికరమైన ఈ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించి మహాలక్ష్మిని ఆరాధిస్తారనికో-ఆర్డినేటర్‌పిల్లి సత్య నారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు తెలిపారు. వలసపాకలలోని తమనివాసంలో మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి నేడు వరలక్ష్మి వ్రతం కావడంతో అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వరలక్ష్మి వ్రతం కావడంతో ఇక ప్రతి ఇల్లు పండుగ శోభతో కళకళలాడుతోందని , పెళ్లికాని మహిళలు వరలక్ష్మివ్రతాన్ని చేస్తే త్వరగా పెళ్లిళ్లు జరుగుతాయని, పెళ్లయిన మహిళలు వరలక్ష్మివ్రతాన్ని చేస్తే సౌభాగ్యం సిద్ధిస్తుందని వ్రతాన్ని నిర్వహిస్తారని తెలిపారు. వరలక్ష్మీ వ్రతమాచరించే ప్రతీ ఒక్కరికీ పూజఫలం దక్కాలని ప్రతీ కుటుంబం ఆయురారోగ్యాలు లతో,ఆస్థైశ్వర్యాలతో తూలతూగలని ఆకాంక్షించారు.అనంతరం కార్యకర్తల ఇండ్లలో నిర్వహించిన సామూహికవరలక్ష్మివ్రతాల్లోపాల్గొని వ్రతమాచరిం చారు. ఒకరికొకరు వాయినాలుసమర్పించుకునిఇచ్చినమ్మ వాయినం ,పుచ్చుకుంటినమ్మవాయినంఅంటూఆశ్వీరచనం పొందారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వఅధికారులు,సిబ్బందికి సేవా పురస్కారాలు ప్రశంసాపత్రాలు అందజేయడం ఆనవాయితీ. కాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా మేనేజర్‌గా పనిచేస్తున్న నవీన్‌కొండేపూడికిఈపురస్కారం లభించిం ది. ఆయన సేవలను గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఈయన పేరును కలెక్టర్‌కు సిఫార్సు చేసారు.

కలెక్టర్ ఆమోదిం చారు. దీంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా నవీన్ కొండేపూడి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆయనను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఘనంగా అభినందించారు.వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరుతేవడంలోనవీన్ చేసినకృషినిఅధికారులు ,సిబ్బంది కొనియాడారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ పాడేరు శాఖను అభినందించిన కలెక్టర్ దినేష్ కుమార్

చింతూరు, మేజర్ న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు శాఖ వారి సేవలను అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అభినందించారు. విలీన మండలాల్లోని వరద బాధితులకు 1650 పైగా కుటుంబాలకు దోమతేరలు టార్పాలిన్స్ వ్యక్తిగతంగా ఇంటి ఇంటికి తిరిగి ఇచ్చి ,బ్లెడ్ క్యాంపులు, ఐ క్యాంపులు ఏజెన్సీలో మారుమూల నివసిస్తున్న గిరిజన ప్రజలకు హైజినిక్ కిట్స్ పంపిణి వంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గత నెలలో ముంపు మండలాల్లో సంభవించిన వరదల్లో బోట్లపై ప్రయాణం చేసి కాలినడకన గుట్టలు ఎక్కి, అడవుల్లో ప్రయాణం చేసి మారుమూల బీద ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ పాడేరు శాఖ అందించిన విశేష సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేసి బృంద సభ్యులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ పాడేరు శాఖ కోఆర్డినేటర్ లోహితాస్ ఆధ్వర్యంలో యన్.టి.ఆర్. జిల్లా కోఆరి నేటర్ యన్.కోటేశ్వరరావు నేతృత్వంలో జరిగిన సేవాకార్య క్రమాలలో పాల్గొన్న కమిటీ సభ్యులు వి.జయలక్ష్మి, పి.సూర్యారావు, జి.గౌరీశంకర్‌రావు, వాలంటీర్లు నూనె రమేష్, వి.అభిషేక్, జి.మంగయ్య, సి.హెచ్.కృపాకర్, బి.దిలీప్ కుమార్ ను ప్రత్యేకంగా కలెక్టర్, జిల్లా యస్‌పి అమిత్ బర్గర్ అభినందించారు.

ఉత్తమ అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ గా పి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి

ఎటపాక, మేజర్ న్యూస్ : 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కొంతమంది అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవ అవార్డులతో సన్మానించడం జరిగింది. దానిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం అటవీశాఖ నెల్లిపాక రేంజ్ ఆఫీసర్గా పని చేస్తున్న పి.వి.వి.ఎస్.ఎన్. మూర్తిని అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఉత్తమ అటవీశాఖ రేంజ్ ఆఫీసర్గా గుర్తించి గురువారం అవార్డుతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అటవీశాఖ సిబ్బంది, కొంతమంది రాజకీయ నాయకులు, పలువురు ఆయనను ప్రశంసల వర్షం కురిపించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రావణమాసంలో పెళ్లిళ్లకు వెళ్లేవారు చాలా అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మరియు డిఎస్పి వారి ఉత్తర్వులు ప్రకారము కాకినాడ సర్పవరం సీఐ ఆధ్వర్యంలో కాకినాడ సర్పవరం పోలీస్ వారు దొంగతనాలు నివారించాలని ఉద్దేశంతో సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాళాలు వేసేటప్పుడు బయటకు కనిపించకుండా వేయాలని, బంగారం వస్తువులు వాడుకకు ఉంచుకుని మిగిలినవి బ్యాంకు లాకర్లో ఉండేలా చూసుకోవాలని, లాకర్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ను వినియోగించుకోవాలని, ఒకవేళ ఏదైనా ఊరు వెళ్ళే ప్రయాణం అయితే మాకు ముందుగా తెలియపరచండి అని, ఈ విధమైన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీగా ఆటోపై ప్రచారాలు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సర్పవరం సీఐ బి.పెద్దిరాజు ఈ సందర్భంగా తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

- సాయంత్రం ఆలయాల్లో పూజలు - లక్ష్మీదేవిగా కనకదుర్గాదేవి

కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం అంటే రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతంగా భావిస్తారు. శ్రావణమాసం నెల రోజులు ముత్తయిదువులకు పండగే. ఇక వరలక్ష్మీ వ్రతం అంటే మహిళలు పులకించిపోతారు. సిరులు కురిపించే లక్ష్మీదేవికి భక్తిశ్రద్ధలతో నిర్వహించే వ్రతం ఇది. శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరుపుకొన్నారు. ఉదయం ఎవరికి వారే వారి వారి ఇళ్లలో తమ శక్తి కొలదీ బంగారు, వెండి లక్ష్మీదేవి రూపులు పెట్టి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వ్రతాలు చేసుకున్నారు. సాయంత్రం పట్టుచీరలు ధరించి ఆలయాలకు విచ్చేసారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది నుంచి కాకినాడ జిల్లా తలుపులమ్మలోవ వరకు ప్రతీ ఆలయం వందల మంది భక్తులతో కిటకీటలాడింది. పలు ఆలయాలలో వ్రతాలు నిర్వహించుకున్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి వ్రతానికి భక్తులు పోటెత్తారు. కాకినాడ సంత చెరువు వద్దనున్న కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని లక్ష్మీదేవి అలంకారంలో తీర్చిదిద్దారు. లక్ష్మీ నారాయణ స్వామికి ప్రీతికరమైన ఏకాదశి, అమ్మవారికి ఇష్టమైన శుక్రవారం కావడంతో ఆలయాలు

కిక్కిరిసిపోయాయి. అన్ని రహదారులు ఆలయాలకే దారితీసాయి. వరలక్ష్మి వ్రతం రోజు అంటే శ్రావణ శుక్రవారం రోజున బంగారం, వెండి కొనుగోలు చేయడం ఆనవాయితీ. దీంతో షాపులన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలలో భక్తులు పోటెత్తారు. సంత చెరువు కనకదుర్గ ఆలయంలో అమ్మవారు లక్ష్మీదేవిగా మారడంతో చూసేందుకు భక్తులు పోటీపడ్డారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి జోగా సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు కిరణ్ కుమార్ ,సుబ్రహ్మణ్యం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయం భక్తజన సంద్రంగా మారింది. ఈవో విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారిని అర్చకులు సుబ్రహ్మణ్యం బంగారు చీరలో అలంకరించారు.

ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి స్వయంగా దగ్గరుండి ప్రసాద వితరణ చేసారు. ఇక పిఠాపురం పాదగయ పురూహితికా అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు .ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అల్లు వెంకట దుర్గ భవాని, శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానంలో గ్రేడ్ వన్ ఈవో సౌజన్య ఏర్పాట్లు పరిశీలించారు. అన్నవరం దేవస్థానంలో వ్రతాలు,దర్శనం కోసం భక్తులు పోటెత్తడంతో ఇంచార్జి ఈఓ డి.ఎల్.వి.రమేషుబాబు, అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాధారాజు స్వయంగా భక్తులకు సేవలు అందచేశారు.

తలచిన వెంటనే పలికే లోవ ఆలయంలో కొలువుదీరిన తలంపులమ్మ ఆశీస్సుల కోసం భక్తులు క్యూ కట్టారు. ఆలయ ఈఓ, డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు భక్తులకు కావలసిన సకల సౌకర్యాలు సమకూర్చారు. అంతర్వేది కోరుకొండ, పుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు కిక్కిరిసిపోయాయి. అయినవిల్లి వినాయక స్వామి, మురుమళ్ళ భద్రకాళి దేవి, కాకినాడ జగన్నాధపురం, వెంకట్ నగర్, గాంధీనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయాలు, సంపర జనార్ధన స్వామి ఆలయం, కరప వేణుగోపాలస్వామి ఆలయాలలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మాచిరాజు లక్ష్మీనారాయణ, కాకినాడ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ డీఈవో తోట సుబ్రహ్మణ్యం పలు ఆలయాలు సందర్శించారు. గోదావరి హారతులు వద్ద సాయంత్రం అసిస్టెంట్ కమిషనర్ విళ్ళ పళ్ళంరాజు అమ్మవారికి సైతం హారతులు ఇప్పించారు. ఉమ్మడి జిల్లాలోని ఇన్స్పెక్టర్లు వడ్డి ఫణీంద్ర కుమార్, బాబు నాయుడు, బాలాజీ, రామలింగేశ్వరరావు పర్యటించారు. ఈరోజు అక్షరాభ్యాసానికి పెద్ద ఎత్తున పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు అయినవిల్లి వినాయక స్వామి ఆలయానికి చేరుకోవడంతో అసిస్టెంట్ కమిషనర్ ముదునూరి సతీష్ రాజు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఆయా ఆలయాల కార్యనిర్వహణాధికారులు వడ్డాది సత్తిబాబు, ఎస్. సత్యవాణి, చిట్టావజ్జల నాగ సుబ్రహ్మణ్య శ్రీనివాస్, లక్ష్మణరావు, తిరుమల రవితేజ, ఆర్.రాజేశ్వరరావు ఆలయాలకు వచ్చే భక్తులకు ప్రసాద వితరణ చేశారు. పెద్దాపురం పాండవులమెట్టపై కొలువుదీరిన సూర్యనారాయణ మూర్తి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకున్నారు. పుట్టకొండలో పెదపూడి తాసిల్దార్ సీతాపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అధికారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా మండలంలో విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందించిన పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. రాజవొమ్మంగి మండల పరిషత్అధికారిగా విధులు నిర్వహిస్తున్న లోకుల యాదగిరిరావు కుజిల్లా కేంద్రం పాడేరులో గురువారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తమ సేవా అవార్డు అందజేశారు. విధి నిర్వహణలో శక్తి వంచన లేకుండా విధులు నిర్వహిస్తున్న స్పెషల్ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఎన్ వి దుర్గారావుకు కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పి అమిత్ బర్దర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. అలానే జిల్లాలోని మండలాన్ని ఉపాధి పనులులో, అలానే కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలోప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేసిన ఏ పి ఓ సురేష్ కుమార్ కు నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ఉత్తమ సేవ అవార్డును అందజేశారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచి ఉత్తమ పురస్కారాలు అందుకున్న అధికారులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

గిరిజన మహిళకు గర్భాశయంలో కణితిని ఆపరేషన్ చేసి తొలగించిన వైద్యులు



చింతూరు, మేజర్న్యూస్ : చింతూరు ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం ఓ గిరిజన మహిళకు గర్భాశయంలో కణితి ఉండడంతో గుర్తించిన వైద్యులు ఆమెకు ఆపరేషన్ నిర్వహించి తొలగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎటపాక మండలం లక్ష్మీపురం పీహెచ్సీ పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన ఇరపా రాములమ్మ అనే మహిళకు గర్భాశయంలో పది సెంటీమీటర్ సైజులో కణితి ఉంది. దీంతో ఈమెకు ఆపరేషన్ అవసరం అని గుర్తించిన పీహెచ్సీ వైద్యులు చింతూరు ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసారు. ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్టులు కడుపులో కుడి వైపున ఓవరెన్ సిస్ట్ ఉందని ఈమెకు వెంటనే ఆపరేషన్ చేయాలని తెలిపారు. శుక్రవారం చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, మత్తు వైద్యులు డా.ఎం.వీ.కోటిరెడ్డి నేతృత్వంలో గైనకాలజిస్టులు డా. వైవీ రమణారావు, డా.శశికళ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రాములమ్మ ఆరోగ్యం నిలకగా ఉందని సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ కుమారి, వినయ్, కనకమ్మ పాల్గొన్నారు.

సభ్యుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ - పున్నయ్య

కాకినాడ, మేజర్ న్యూస్ : సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ఏటా క్రమంతప్ప కుండా వైద్యశిభిరాలను నిర్వహిస్తూ వుంటామని కమిటీ కార్యదర్శి పాబొలు చినపున్నయ్య అన్నారు.లిటరరీ అసోసియేషన్ టౌన్హాల్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి మరియు దంత వైద్యశిభిరాన్ని కవిటీ అధ్యక్షులు జి.సత్యనారాయణ మూర్తి (నానాజీ) లాంచనంగా ప్రారంభించారు. పున్నయ్య మాట్లాడుతూ సూపర్ సెషాలిటీ వైద్యబ్రందాలచే గుండె, చర్మ, కంటి, దంత మరియు కుటుంబ సభ్యులందరికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూవున్నామని అన్నారు. సభ్యుల సహకారంతో విద్య,వైద్య,క్రీడా, కార్యక్రమాలను నిర్వహిస్తూ టౌన్హాల్ ఆశయాలను నెరవేరుస్తున్నామని చెప్పారు. వాసన్ ఐ కేర్ మరియు క్లౌవ్ డెంటల్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో వైద్యశిభిరాన్ని నిర్వహించగా సుమారు 675 మంది పరీక్షలు చేయించుకున్నారు.క్లౌవ్ డెంటల్ హాస్పిటల్ అధినేత డా.చైతన్య ఆనమ్ మాట్లాడుతూ ప్రతీఒక్కరూ దంతారోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

ఆరోగ్యంగా జీవించాలంటే దంతసంరక్షణ ఎంతో అవసరమన్నారు. అత్యాదునిక వైద్యవిజ్ఞానాని అందుబాటులోకి తీసుకోచ్చామని చెప్పారు. డెంటల్ చెకఅప్ క్యాంపు డెంటల్ హెల్త్ ప్లాన్ కార్డులను ప్రవేశపెట్టామని చెప్పారు.దంత వైద్య శిభిరాలలో పరీక్షలు చేసిన రోగులకు మా హస్పిటల్లో ఉచిత కన్సల్టేషన్ సదుపాయం వుందన్నారు స్దానిక నూకాలమ్మ గుడి సమీపాన తమ హస్పిటల్ వుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి.వై.రఘునాథ్, కోశాధికారి ఎం.సూర్యనారాయణ రాజు,కమిటీ సభ్యులు సుసర్ల సుబ్రహ్మణ్యం, బచ్చు శివప్రసాద్, ఎం.సత్యనారాయణ, నెక్కంటి శ్రీనివాస్, పి.రామచంద్రరాజు, పెద్దిరెడ్డి సతీష్, బసవా ప్రసాద్, బచ్చు శేఖర్, వెత్సా ఆనంద్, దంగేటి ప్రసాద్, సత్తి రవిరెడ్డి, చోడిశెట్టి పద్దరాజు, సమయమంతుల కృష్ణమోహన్తోపాటు అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎంపీ హరీష్ మాధురర్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుపతిగా ప్రఖ్యాతి వహించిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అందుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎంపీ హరీష్ మాధుర్ లు అన్నారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, పవిత్రోత్సవాల్లో నిర్వహించిన యాగ పాల్గొన్నారు. అనంతరం ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన అర్చక స్వాముల క్వాటర్స్,సీసీరోడ్డు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలోని ఏటి గట్టు వద్ద నుంచి లోల్ల వరకు నిర్మిస్తున్న రహదారికిశంకుస్థాపనచేసి,శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎందరో భక్తులు, స్వామివారి మీద విశ్వాసంతో వాడపల్లి చేరుకుని ఏడు శనివారాల మొక్కులు చెల్లించుకుంటున్నారని, తిరుమల తరువాత కోనసీమ తిరుపతిగా వాడపల్లి అంతటి ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. వాడపల్లిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో వాడపల్లిని ఐకానిక్ ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాధం, కరుటూరి నరసింహారావు, మద్దూరి సుబ్బారావు, గుత్తుల పట్టాభి, చిలువూరి సతీష్ రాజు, ధరణాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా వుండాలి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా వుండాలని ఎంపీపీ కుండా అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. హాస్పటల్ అభివృద్ధి అంశంపై చర్చించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రపత్తంగా ఉండాలని, రోగులకు మెరుగైనవైద్యం అందించాలని, పాము కాటుకు కుక్క కాటుకు అవసరమైన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని, కొత్తగా వచ్చిన ల్యాబ్ ద్వారా రక్త పరీక్షలు నిర్వహించాలని హాస్పటల్ ఆవరణలోని పరిసరాలను శుభ్రముగా ఉంచి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి దాతలు నుంచి విరాళాలు సేకరించాలని వైద్యులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి బోణం సాయిబాబా, సర్పంచ్ గెడ్డం సుధా, ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు, వైద్యాధికారి పి. సౌమ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బందుకు మద్దతు పలికిన ఆదివాసి మెడికల్ అసోసియేషన్

కూనవరం, మేజర్ న్యూస్ : పశ్చిమబెంగాల్ హాస్పిటల్లో జూనియర్ డాక్టర్ పై జరిగిన ఈ ఘటనపై ఖండిస్తూ ఇప్పటి కే దేశవ్యాప్తంగా ర్యాలీలు, నిరసనలు జరుగుతున్నా నేపథ్యం లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దేశ వ్యాప్తంగా 2 రెండు రోజులు ఈ నెల 17 నుండి 18 వరకు దేశ వ్యాప్త సమ్మెకి పిలుపు నివ్వటం జరిగింది ఈ సమ్మెకి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, ప్రధాన కార్యదర్శి పూసం.వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటన ద్వార తెలియజేశారు.

రాజధాని నడి ఒడ్డున ఉన్న హాస్పిటల్ లో డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్ పైనే ఇలాంటి క్రూరమైన హత్యాచారం సంఘటన జరిగింది, అదే కాకుండా ఆ హత్యాచారానికి సంబంధించిన ఆధారాలు, వీడియోలు మాయం చేయటం కోసం ఆ హాస్పిటల్ పై దుండగులు దాడి చేయటం, అడ్డుగా వచ్చినా డాక్టర్స్, సిస్టర్స్, పోలీసు వారిని కూడా ఇష్టం వచ్చినట్లు కొడుతూ, హాస్పిటల్ సీసీ కెమెరాలు, వైద్యా పరికరాలను ధ్వంసం చేశారు అంటే వాళ్ళు ఎలాంటి రౌడీ ముకలు అనేది మనకు అర్థం అవుతుంది,అత్యవసర సేవలు చేసే ఇలాంటి డిపార్టుమెంటు మీద ఈ రకంగా దాడి చెయ్యటం ఇంత వరకు ఎక్కడ కూడా జరగలేదని అన్నారు, ఇలాంటి వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి పబ్లిక్గా ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు,ఇక ముందు అత్యవసర డేపర్ట్మెంట్ లలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఎమర్జెన్సీ డిపార్టుమెంటు లకి ప్రత్యేక చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఘటనను దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యవసర డిపార్టుమెంటులలో పని చేసే వారికోసం ప్రత్యేక చట్టాలు చేయలని కోరుతున్నాము అని అన్నారు. మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కూడా అక్కడక్కడ కొన్ని చిన్న చిన్న సంఘటనలు డాక్టర్స్, సిస్టర్స్, కిందిస్థాయి సిబ్బంది మీద కూడా దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని అవి బయటకి చెప్పలేక పోతున్నారు అని అన్నారు. అత్యవసర సేవలు ఉన్న హాస్పిటల్స్ లలో పేషంట్స్ తప్ప బయట వ్యక్తులు రాకుండా, బయట వ్యక్తుల ప్రమేయం ఎక్కువగా లేకుండా చూడాలని ఒకే వేళ వచ్చినా డాక్టర్స్ అనుమతి తోనే వచ్చేలా అత్యవసర డిపార్ట్మెంట్కి హక్కులు ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు రేపు జరిగే వైద్యుల దేశ వ్యాప్త సమ్మెకు మన మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సభ్యులు మరియు ప్రజలు అందరు సామాజిక బాధ్యత తోను , ఇలాంటి రౌడి ముఖాలు కట్టడి చెయ్యటం లో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మారుమూల గెలిపిన మహిళకు రాజభవన్ ఆహ్వానం



కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలం అభిచర్ల గ్రామానికి చెందిన కారం రాణి సర్పంచుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజభవన్ స్వాతంత్ర వేడుకలలో పాల్గొనుటకు ఆమెకు అవకాశం కల్పించారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంలో ఎట్ హెూం లో పాల్గొని కార్యక్రమం తిలకించారు. అనంతరం కారం రాణి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి ఈ ప్రాంత పాఠశాలల గురించి మరియు వరద బాధితుల సమస్యలు పోలవరం సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తమకు రాష్ట్ర భవన్ నుండి ఆహ్వానం రావడం గొప్ప విషయంగా కారం రాణి తెలిపారు.

అన్నా క్యాంటీన్లు సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే పంతం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివంగత నేత ఎన్టీఆర్ స్ఫూర్తితో మొదలు పెట్టిన అన్నా క్యాంటీన్లు మళ్ళీ పునఃప్రారంభోత్సవం చేయడం గొప్ప పరిణామమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. స్థానిక చేపల మార్కెట్ వెనుక ఉన్న బోట్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని కూటమి నేతలతో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ కు వచ్చిన ప్రజలకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. 15 రూపాయలకే మూడు పూటలా టిఫిన్, భోజన సదుపాయం కలిపించడం అభినందనీయణమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అన్నా క్యాంటీన్లుపై ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం ప్రజలకు ఒక వరమన్నారు. ఈ సదుపాయాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంతం సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం చర్యలు చేపట్టాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి తూర్పు,పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఉపాధ్యాయ ఓటర్ల నవీకృత జాబితా రూపకల్పనకు ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం చర్యలు చేపట్టాలని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఇట్ల కిషోర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియపై కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్..అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయ యూనియన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సజావుగా నూతన ఉపాధ్యాయ ఓటర్ల జాబితా రూపకల్పనకు అందరూ సహకరించాలని కోరారు. ఇందుకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2024 నవంబరు ఒకటి క్వాలిఫైయింగ్ తేదీగా ఓటరు జాబితా నవీకరణపై గత నెల 29న నోటిఫికేషన్ రిటర్నింగ్ అధికారి పబ్లిక్ నోటిస్ జారీ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల నమోదు ప్రక్రియపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూతన ఉపాధ్యాయ ఓటరు నమోదుకు ఓటర్లు ఫారం-19 సమర్పించడానికి 2024 సెప్టెంబర్ 03 చివరి తేదీ అని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 24న ఉపాధ్యాయ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురించడం జరుగుతుందని, ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేసేందుకు 2024 సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 15 వరకు అవకాశం ఉందన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితాపై వచ్చిన క్లెయిమ్లు, అభ్యంతరాలను అక్టోబర్ 30వ తేదీ నాటికి పరిష్కరించి, తుది ఓటర్ల జాబితాను 2024 నవంబర్ 06న ప్రచురించడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులందరికి ఓటరు నమోదు చేసుకునేందుకు ఏఈఆర్ఓలు అవకాశం కల్పించాలని, అనర్హులు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో నమోదు కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు.సమావేశంలో కాకినాడ ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి పి.త్రినాథరావు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, హెచ్ఎం అసోసియేషన్, యూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీయూఎస్ ఉపాధ్యాయ యూనియన్ల ప్రతినిధులతో పాల్గొన్నారు.

సుపరిపాలన దక్షుడు అటల్ జీ చిరస్మరణీయుడు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : దేశాభివృద్ధి, సమాజ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేసిన భారత మాజీ ప్రధాని సుపరిపాలన దక్షుడు,భారత రత్న డాక్టర్ ఎ బి వాజపేయి చిరస్మరణీయుడని భాజపా కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ అన్నారు. వాజ్పేయి వర్ధంతి సందర్భంగా ఏలేశ్వరం మండలం సిరిపురంలో బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమా

పెరవలి ఎలక్ట్రికల్ ఏఈ నిచ్చల్‌కు ప్రతిభా పురస్కారం -అభినందించిన సిబ్బంది

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండల ఎలక్ట్రికల్ ఏఈగా పనిచేయుచున్న ఎం డేవిడ్ నిచ్చల్ కు విధి నిర్వహణలో చూపించిన అంకితభావానికి కాను ప్రతిభ అవార్డు ఉత్తమ ఏఈ ప్రశంసా పత్రం లభించాయి ఆగస్టు 15వ తేదీ గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగా నిడదవోలు డివిజన్ పెరవలి సెక్షన్ విద్యుత్ అధికారి ఎం డేవిడ్ నిచ్చల్ ఈ ప్రతిభ పురస్కారం అవార్డుఅందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆగస్టు 16వ తేదీ శుక్రవారం పెరవలి ఎలక్ట్రికల్ ఏఈ ఎం డేవిడ్ నిచ్చల్ కి విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ కె వి సుబ్బారావు, జూనియర్ ఇంజనీర్ ఏ రమేష్, లైన్మెన్లు బి ప్రదీప్ కుమార్, శేషగిరి, షిఫ్ట్ ఆపరేటర్ మూర్తి, తదితర సిబ్బంది మండల అధికారులు ప్రజా ప్రతినిధులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

మాజీ ప్రధాని వాజపేయికి నివాళి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో బూత్ నెంబర్ 209లో భారత రత్న మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించడం జరిగింది.

దేశానికి మాజీ వాజపేయి చేసిన సేవలు మరువలేనివని బిజెపి నాయకులు ఈసందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ళ బొజ్జిరెడ్డి, జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పేద వర్గాల ఆకలికి ఫుల్‌స్టాప్ పెట్టాం

– కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోపే హామీని నిలబెట్టుకున్నాం
– శాసనసభ్యులు వనమాడి కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పేద వర్గాల ప్రజల ఆకలికి ఫుల్ స్టాప్ పెట్టిందని, ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చిందని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. శుక్రవారం కాకినాడ సిటీ నియోజకవర్గం నందు ఏర్పాటుచేసిన జగన్నాధపురం అన్నమ్మగాటి సెంటర్,సంతచెరువు సెంటర్, డైరీ ఫారం సెంటర్ మరియు కుళాయి చెరువువద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను కూటమి నేతలతో కలిసి కొండబాబు ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్‌విగ్రహానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.అన్న క్యాంటీన్ లలో ప్రజలకు స్వయంగా ఉదయం అల్పాహారం వడ్డించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్న క్యాంటీన్ వెబ్ సైట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టోకెన్ జారీ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్న క్యాంటీన్ల హామీ నిలబెట్టుకుందని,గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించి 15 రూపాయలకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం,రాత్రిటిఫిన్అందించడం జరుగు తుందని, రాష్ట్ర వ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని, 2024 ఎన్నికల సమయంలో బాబు సూపర్-6 హామీలతో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ల ఏర్పాటు హామీని నిలబెట్టుకున్నామని, జగన్ రెడ్డి పాలనలో ఒకే ఒక్క సంతకంతో అన్న క్యాంటీన్లను మూసే వేసి పేద వర్గాలకు అందుతున్న అన్నాన్ని లాక్కున్నాడని, రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్సీ సత్యకుమారి, మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల్ కుమార్, పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, గడ్డం పూర్ణ, సంఘాన్ని నాగూర్, కోపనాతి నాగకుమారి, తుమ్మల సునీత రమేష్,తాజద్దీన్, గదులసాయిబాబా,కోదూరు కుమార్ స్వామి, బంగారు సత్యనారాయణ, రెడ్డనం సత్తి బాబు, అమలుకంటి బలరాం, పొంగా బుజ్జి, రిక్క లక్ష్మి, ఎరుపిల్లి రాము, చొడుపల్లి సతీష్, మూగు రాజు, అంబటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ లైన్మెన్ అవార్డు అందుకున్న కొంతమూరు లైన్మెన్ డిఆర్‌వివి ప్రసాద్

ధవలేశ్వరం, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలకు గాను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం టౌన్ డివిజన్ ఆపరేషన్ సెక్షన్ కొంతమూరు లైన్మెన్ డి ఆర్ వి వి ప్రసాద్ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ లైన్మెన్ అవార్డును అందుకున్నారు. ఆగస్టు 15వ తేదీ గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లైన్మెన్ డి ఆర్ వి వి ప్రసాద్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఇచ్చిన ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచుతుందని నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పని చేస్తూ ఉంటానని ఆనందం వ్యక్తం చేశారు.

రెవెన్యూ సదస్సుల ఏర్పాటుకు చర్యలు

– తహసీల్దార్ కె.చంద్రశేఖర రెడ్డి

సామర్లకోట, మేజర్ న్యూస్ : భూ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు జరగనున్నట్టు తహసీల్దార్ కె.చంద్ర శేఖర రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత అంశాల ప్రకారం భూముల రీసర్వే విషయంలో గతంలో జరిగిన పొరపాట్లు పరిష్కరించు కునేందుకుఈసదస్సులు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. దేవాదాయ భూముల ఆక్రమణలు, ఒకరి భూములు మరొకరి సర్వేలో కలిసి పోవడం, వంటి అన్ని సమసలపై ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. 45 రోజులు పాటు జరిగే ఈ సదస్సులు పెద్ద గ్రామాల్లో ఒక రోజు, చిన్న గ్రామాల్లో ఒక పూట చొప్పున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుల్లో తహసీల్దార్, విఆర్వోలు, మండల సర్వేయర్, లాండ్ సర్వే సర్వేయర్, దేవాధాయ శాఖ అధికారులు, పాల్గొంటారన్నారు. వచ్చిన ఫిర్యాదులపై వారం రోజుల్లో అధికారులు క్షేత్రస్తాయి ధర్యాప్తు జరిపి ఒక నిర్ధారణకు వస్తారన్నారు. వాటిని మండల స్థాయిలో పరిష్కరి చేందుకు తదుపరి చర్యలు చెప్పడతా మన్నారు. అలా పరిస్కారం కాని సమస్యలు జిల్లా జాయింట్ కలెక్టర్ కు బదలాయించనున్నట్టు ఆయన చెప్పారు. ఆ స్థాయిలో సైతం పరిస్కారం కాని పెద్ద సమస్యలుంటే వాటిని ప్రభుత్వానికి సిఫార్సు చెయ్యనున్నట్టు చెప్పారు. మొదటి 45 రోజులు సస్యలపై ఫిర్యాదులు సేకరించి క్షేత్రస్తాయి పరిశీలన జరపడం, తదుపరి 45 రోజుల్లో సమస్యలు పరిస్కార వేదికలు నిర్వహించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ ప్రక్రియ మొత్తం మూడు నెలల్లో జరిపి ఎలాంటి భూ సమస్య అయినా పరిష్కరించే లక్ష్యంతో ఈ రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను మండల పరిధిలోని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర రెడ్డి తెలిపారు.

ఇరిగేషన్ చెరువు పూడుస్తున్నారనే ఫిర్యాదుపై తహసీల్దార్ పరిశీలన

సామర్లకోట,మేజర్న్యూస్ :సామర్లకోట శివారు సత్యనారాయణ పురం, జగ్గమ్మగారిపేటలో పాత సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వెనుకవైపు గల ఇరిగేషన్ చెరువును ఆక్రమించేందుకు చెరువు స్థలాన్ని పూడుస్తున్నారనే సమాచారంతో తహసీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి శుక్రవారం చెరువును పరిశీలించారు. మండల సర్వేయరు, గ్రామ రెవెన్యూ అధికారిలతో కలసి సదరు చెరువు భూమిని ఆయన పరిశీలించి పనులను నిలిపివేయాలని రైతు కొప్పిశెట్టి రవిని ఆదేశించారు. ఈ సందర్భంగా పనికి ఉపయోగిస్తున్న జేసిబిని చెరువు వద్దనుంచి పంపివేశారు. కాగా రైతు రవి వివరణిస్తూ ఈ భూమి తన స్వంతభూమి అని, తన వద్ద దీనికి సభందించి అన్ని రికార్డులు ఉన్నయన్నారు. దానికి తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్న పత్రాలు తీసుకువచ్చి తమకు చూపించాలని చెబుతూ తదుపరి తమ అనుమతి లేకుండా భూమిలోనికి ప్రవేశించకూడదని రైతు రవిని ఆదేశించారు. కాగా ఈ చెరువు ఇరిగేషన్ శాఖకు చెందినదిగా తెలిసినందున సంబంధిత అధికారులతో సంప్రదించి వారి నిర్ధారణ తీసుకోనున్నట్టు తహసీల్దార్ చెప్పారు. అలాగే సర్వేయరు, గ్రామ రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారుల సమక్షంలో సర్వే నిర్వహించి సాగుచెరువు సరిహద్దులను నిర్ణయించి మక్కులు ఏర్పాటు చేసి సరిహద్దులకు శాశ్వత ఫెన్సింగ్ ఏర్పాటు భూమిని సంరక్షించుకోవాలని ఇరిగేషన్ అధికారులకు తహసీల్దార్ సూచించారు.

జాతీయ జెండా ఆవిష్కరించిన సబ్ రిజిస్టర్

అనపర్తి, మేజర్ న్యూస్ : 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అనపర్తి గ్రామంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ కర్రి శ్రీరామకృష్ణ నరసింహారావు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఆఫీస్ సిబ్బంది కృష్ణ, రమేష్, సురేష్, సుజాత, వనజ, ప్రియా, దస్తావేజు లేఖర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, నేతాజీ తదితర సమరయోధుల త్యాగఫలమే ఈ స్వేచ్ఛ స్వతంత్రమని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించాలని, దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు పౌరులందరూ భాగస్వామ్యది కావాలని అన్నారు.

పెరవలి సెంటర్ పెద్దదే కానీ..
క్యాష్ డిపాజిట్ మిషన్, ఏటీఎంలు లేవు

– సిడిఎమ్‌లు లేక సెలవు రోజుల్లో వ్యాపారాలు నిల్

పెరవలి,మేజర్న్యూస్ : పెరవలి మండలానికి సంబంధించి పెరవలి జాతీయ రహదారి సెంటర్ ప్రధానమైన వ్యాపార కూడలిగా చెప్పవచ్చు. 16వ నెంబరు జాతీయ రహదారి ఉండటం సుమారు 100 షాపుల వరకు వివిధ రకాలైన వ్యాపార సంస్థలు బ్యాంకులు ఎడ్యుకేషన్ సెంటర్లు కాన్వెంట్లు ఆలయాలు పెరవలి సెంటర్లో ఉన్నప్పటికీ బ్యాంకులకు సెలవు రోజుల్లో క్యాష్ అందుబాటులో లేక వ్యాపారాలు సన్నగిల్లుతున్నాయని వ్యాపారస్తులు గగ్గోలు పెడుతున్నారు చిన్నచిన్న గ్రామాల్లో కూడా ఉండే క్యాస్ట్ డిపాజిట్ మిషన్లు పెరవల్లిలో ఏ బ్రాంచ్ వద్ద లేకపోవడమేమిటని ఖాతాదారులు వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు పెరవలి సెంటర్లో యూనియన్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ వంటి బ్యాంకు శాఖలు ఉన్నప్పటికీ అవి సెలవు రోజుల్లో ఖాతాదారులకు కానీ వ్యాపారస్తులు కానీ ఉపయోగపడే అవకాశం ఉండట్లేదు అని చెప్పవచ్చు డిపాజిట్లు మిషన్లు ఏటీఎంలో ఉంటే జాతీయ రహదారి గుండా ప్రయాణించే వారే కాకుండా పెరవలి మండల వ్యాప్తంగా పెరవలి సెంటర్కు వచ్చే ప్రజలు షాపింగ్ అవసరమయ్యే సొమ్మును ఏటీఎంలో సిడిఎంల నుండి తీసుకుని షాపుల వద్ద కొనుగోలు చేసే శక్తి పెరుగుతుందని ఈ మిషన్లు లేకపోవడంతో ఖాతాదారులు ప్రజలు కావలసిన వస్తువులకు సమీప ప్రాంతాలైన తనుకు రావులపాలెం వెళ్ళిపోతున్నారని వ్యాపారస్తులు గగ్గోలు పెడుతున్నారు. గతంలో పెరవలి సందర్శనకు వచ్చిన వివిధబ్యాంకుల అధికారులకు ఈ

విషయంపై విజ్ఞాపన పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకపోయిం దని వారు వాపోతున్నారు.మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే పెరవలి సెంటర్లో ఇటీవల తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని సెలవు రోజుల్లో బ్యాంకులు సెలవు దినాలు కావున తాము అమ్మిన అమ్మకాలు షాపుల్లోనే ఉంచుకోవాల్సి వస్తుందని అదే సిడిఎం మెషిన్లు ఉంటే వెంటనే అమ్మకాలు ద్వారా వచ్చిన సొమ్మును సిడిఎంలలో డిపాజిట్ చేసి నిశ్చింతగా ఉండవచ్చని వ్యాపారులు అంటున్నారు. పెరవల్ సెంటర్ పెద్దది కావడంతో అరిటి కొబ్బరి కూరగాయలు వ్యాపారాలు చేసే హెూల్సేల్వ్యాపారస్తులు కూడా నగదు తీసుకోవడానికి డిపాజిట్లకు బదిలీలకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని వారు వాపోతున్నారు. గతంలో ఆంధ్ర బ్యాంకు శాఖ ఉన్నప్పుడు పెరవలి సెంటర్లో ఏటీఎం ఉండేదని ఆంధ్ర బ్యాంకు యూనియన్ బ్యాంకుగా మారిన తర్వాత ఉన్న ఏటీఎంను కూడా తీసివేశారనిఖాతాదారులు వ్యాపార స్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు కళ్ళు తెరిచి పెరవలి సెంటర్లో క్యాష్ డిపాజిట్ మిషన్లు ఏటీఎంలు ప్రారంభించవలసిందిగా వ్యాపా రస్తులుఖాతాదారులు కోరుతున్నారు.

ఆదోని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'

– ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్
ఈ ఆదివారం మీ జీ తెలుగులో..!

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆరంభం నుంచే అంతులేని వినోదం అందించడమే లక్ష్యంగా రియాలిటీ షోలు, సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోన్న ఛానల్ జీ తెలుగు. ప్రేక్షకులకు మరింత వినోదం అందించేందుకు నేరుగా తమ అభిమాన బుల్లితెర నటీనటులను కలిసే అవకాశం అందిస్తూ ఆదోనిలో ఆగస్ట్ 10 శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించింది. శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది. అంతేకాదు! వారం వారం సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైంది. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే..! జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. మీ అభిమాన యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. అభిమానుల కోలాహలంతో నిండిన ఈ వేదికపై మా అన్నయ్య సీరియల్ జంట గంగ(గోకుల్ మీనన్)-శివ(స్మృతి కశ్యప్) వివాహతంతు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి లాస్య పురోహితుడి పాత్ర పోషించి అందరినీ కడుపుబ్బా నవ్వించింది. అంతేకాదు, ఈ వేదికపై నటీనటు లంతా రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపు కున్నారు. ఇక, ఎవర్గ్రీన్ సరిగమప గాయకులైన లక్ష్మీగాయత్రి, సమీర ప్రత్యేక ప్రదర్శన వీక్షకుల హృదయాలను హత్తుకుంది. జీ తెలుగు తారలు, అభిమానులతో సంగ్రామంలా సాగిన ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆదోని శాసనసభ సభ్యులు పీ.వీ. పార్థసారథి హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. ఈ వేదికపై నిరుపేదల కోసం సోషల్ వెల్ఫేర్ సొసైటీని నిర్వహిస్తూ ప్రజాసంక్షేమం, సేవ కోసం పాటుపడుతున్న సునీతను సన్మానించారు. అంతేకాదు.. వీకెండ్ వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ప్రేమలు సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది జీ తెలుగు. గిరీష్ ఎ.డి దర్శకత్వం వహించిన ప్రేమలు సినిమా కథ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన సచిన్ (నస్లెన్ కె. గఫూర్) చుట్టూ తిరుగుతుంది. %ఖఖ% వెళ్ళాలకున్న సచిన్ వీసా దరఖాస్తు తిరస్కరించబడుతుంది. సచిన్ తన స్వగ్రామంలో ఉండటం ఇష్టంలేక తన స్నేహితుడు అమల్ డేవిస్ (సంగీత్ ప్రతాప్) సహాయం కోరతాడు. హైదరాబాద్‌లో గేట్ కోచింగ్ తీసుకోవాలనుకున్న అమల్ సచిన్ ను వెంట తీసుకెళ్తాడు. ఓ పెళ్లిలో రీను (మమితా బైజు)ను కలిసిన సచిన్ వెంటనే ఆమెతో ప్రేమలో పడతాడు. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది తెలియాలంటే ప్రేమలు సినిమా చూడాల్సిందే..! నస్లెన్ కె.గఫూర్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో సంగీత్ ప్రతాప్, శ్యామ్ మోహన్, అఖిల భార్గవన్, మీనాక్షి రవీంద్రన్, అథ్లాఫ్ సలీం తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాలో ప్రతి ఒక్కరి నటన అందరినీ ఆకట్టుకుంటుంది. కామెడీ, సెంటిమెంట్ మేళవింపుతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. మనసుని తాకే సన్నివేశాలు, ఉత్కంఠరేపే ట్విస్ట్‌తో ప్రేమలు సినిమా ఉద్వేగభరిత అనుభూతిని ఇస్తుంది. మరి మీరూ ఈ వీకెండ్ ధమాకా డబుల్ వినోదాన్ని మిస్సవకుండా ఉండాలంటే మీ అభిమాన తారలు సందడి చేసిన 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్తోపాటు, హృదయాన్ని హత్తుకునే కథతో సాగే ప్రేమలు సినిమాని తప్పక చూడండి...!

సామర్లకోటలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్టు ట్రాన్స్‌కో ఇఇ ఎవిఎన్డి ఎస్ ప్రభాకర్ తెలిపారు. 33/11 కెవి సామర్లకోట సబ్ స్టేషన్ మరమ్మత్తుల భాగంగా ఉదయం 7 గంటలనుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్టు తెలిపారు.సామర్లకోట సబ్ స్టేషన్ నుండి నుండి 11కెవి బీబిఆర్ పీడర్ సామర్లకోట పట్టణ ప్రాంతంలో రాజీవ్ గృహకల్ప,ప్రభుత్వాసుపత్రి వెనుక,గణపతి నగరం,పెద్దాపురం రోడ్డు,లారీ యూనియన్ ఆఫీస్ రోడ్డు, గాంధీ నగర్,అమ్మనమ్మా అపార్ట్ మెంట్, టిడ్కో గృహాలు,పెద్దపులి చెరువు, మాజేటీ నగర్,భాస్కర కాలనీ,సాయి నగర్,మెహర్ కాంప్లెక్స్ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ అంతరాయానికి సహకరించవలసినదిగా ఇఇ ప్రభాకర్ తెలిపారు.

ఘనంగా భారతమాత విగ్రహ ఆవిష్కరణ

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : పట్టణంలో శివాలయం ఎదురుగా ఉన్నటువంటి పార్కు వద్ద భారతమాత విగ్రహాన్ని శుక్రవారం బిజెపి కోనసీమ జిల్లా అధ్యక్షులు యాడ దొరబాబు చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. రామచంద్రపురం పట్టణంలో ఈ విగ్రహావిష్కరణ చాలా ఆనందదాయకమని బిజెపి నాయకులకు, కార్యకర్తలకు దేశభక్తి ఎక్కువ అని, దేశాన్ని దేశ ప్రజలను ఎప్పుడూ గౌరవించడం బిజెపి పార్టీకి సాంప్రదాయమని దొరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఏర్పాటు చేసిన సలాది సతీష్ నాయుడుని ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అయ్యాజీ వేమ, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కరి చిట్టిబాబు, బిజెపి సీనియర్ నాయకులు ఆర్వి నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, అడబాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు, వీళ్ళ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ మోర్చా నాయకులు పలివెల రాజు, టౌన్ అధ్యక్షుడు కేశవ రాఘవేంద్ర, టిడిపి పట్టణ ఇన్చార్జి ఫణి కుమార్, మండపేట టౌన్ కార్యకర్తలు రవీంద్రబాబు, ఆర్.చౌదరి, జిల్లా ట్రేడర్స్ సెల్ కన్వీనర్ కొట్టువాడ హరిబాబు, కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు బావి మాస్టారు, రామచంద్రపురం నియోజకవర్గ కో-కన్వీనర్ సలాది శేఖర్ పాల్గొన్నారు.

నగరంలో నూతన సిఐల బాధ్యతల స్వీకరణ

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యేగా పనిచేసిన చంద్రశేఖరరెడ్డి వద్ద ఎవరైతే సిఐ లు, ఎస్ఐ లు పనిచేశారో వారందరినీ బదిలీ చేసారు. వారిలో చాలామందికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. విఆర్ లో ఉంచారు. చంద్రశేఖర రెడ్డికి అనుకూలంగా పనిచేసినవారికి పోస్టింగులు ఇవ్వవద్దంటూ స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని పోలీసు వర్గాలు కూడా వెల్లడించాయి. కాగా పోర్ట్ సీఐగా పనిచేసిన సుమంత్ ను బదిలీ చేశారు. ఆయన స్థానంలో నూతనంగా నియమితులైన సునీల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా కాకినాడ టూ టౌన్ సిఐ నాయక్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మజ్జి అప్పలనాయుడు కూడా శుక్రవారమే బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే వన్ టౌన్ సీఐ బదిలీ కావడంతో నూతన సిఐ బాధ్యతలు చేపట్టారు. త్రీటౌన్ సీఐ కృష్ణభగవాన్ బదిలీ అయినప్పటికీ ఇంకా రిలీవ్ కాలేదు. రెండు రోజుల్లో నూతన సీఐ బాధ్యతలు చేపడతారని అధికారులు వెల్లడించారు.

ఏపీ ఎన్జీవో హెూంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాకినాడ, మేజర్న్యూస్ : ఏపీఎన్జీజివో హెూం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహన్‌రావు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా గుద్దటి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి తెలియజేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగులు పని చేయాలని పిలుపునిచ్చారు.

అలాగే ఉద్యోగుల సమస్యలపైన మరియు ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, జిల్లా సహ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, ఉపాధ్యక్షులు సెరెళ చంద్రరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.ఎం.జి.కె.ప్రసాదు,కాకినాడపట్టణకార్యదర్శి వై.రామ కృష్ణ, ఉపాధ్యక్షులు కే.శివ ప్రసాద్, వి.జయలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.నరేష్, సంయుక్త కార్యదర్శి శ్రీరాములు, కె.రమేష్, ఒమన్ వింగ్ చైర్ పర్సన్ బి.సుజాత, కన్వీనర్ దేవి, ఎస్.లత, ఇతర కార్యవర్గ సభ్యులు మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేశారు.

18న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద మహాన్నదానం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఈ నెల 18వ తేది ఆదివారం ఉదయం 11 గంటల నుండి ఆషాఢ మాస జాతర ముగింపు సందర్భంగా మహాన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని, కావున ఈ అన్నదాన కార్యక్రమంలో యావన్మంది భక్తులు, పురప్రజలు పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించవలసినదిగా దేవస్థాన ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మజీ మరియు అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ్మోహనరావులు తెలిపారు.

ఉత్తమ ప్రతిభకు పురస్కారం

– డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డిఎల్‌పిఓ బాలామణి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణికు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ ప్రతిభ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జిల్లా పంచాయతీ అధికారిణి సౌజన్య భారతి, పలువురు జిల్లా ఉన్నతాధికారులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ ఎం.బాలామణిను పెద్దాపురం డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, రెడ్డి, వెంకట్, సత్యనారాయణ, సత్యనారాయణమ్మ, సత్యనారాయణ, డివిజన్‌లోని పలువురు ఇఓ & పిఆర్‌డిలు, పంచాయతీ సెక్రటరీలు డిఎల్‌పిఓ బాలామణిను అభినందించినవారిలో ఉన్నారు.

మా నాన్నగారే నాలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి రగిలించారు

– ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

– రవళి స్పిన్నర్స్ వద్ద పంద్రాగస్టు వేడుకలు

పెరవలి, మేజర్ న్యూస్ : స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న తన తండ్రి వంక సత్యనారాయణ తనలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి రగిలించారని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15వ తేదీ గురువారం పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలోని రవళి స్పిన్నర్స్ వద్ద పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా తమ సంస్థలో పనిచేయుచున్న కార్మికులకు సేవా అవార్డులను బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ హెయిర్ ఇండస్ట్రీస్ రవళి స్పిన్నర్స్ ఎస్ వి ఆర్ స్పిన్నర్స్ వ్యవస్థాపకులు అయిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ తన తండ్రి గారు స్వాతంత్రోద్యమ నాయకుడు పెనుగొండ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ వంకసత్యనారాయణ స్వాతంత్రోద్యమంలో పాల్గొని అనేకసార్లు జైలుకు వెళ్లారని అప్పటి స్వాతంత్ర ఉద్యమ నాయకులందరూ తమ ఇంటికి అప్పుడప్పుడు వచ్చేవారిని వారిని చూస్తూ ఎదిగిన తాము మనకు వచ్చిన స్వాతంత్రం ఎంత విలువైందో గమనిస్తూ పెరిగామని అన్నారు తమ తండ్రి గారు అప్పటి పోలీసుల కళ్ళు కప్పి వివిధ ప్రదేశాల్లో దాక్కుని స్వాతంత్రోద్యమంలో పాల్గొనే వారు అన్నారు. అప్పటి పాలకులు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న వారిని అనేక బాధలకు గురిచేసిన సహనం కోల్పోకుండా స్వార్థం లేకుండా పనిచేయడం వల్లే మనకు ఇప్పటి స్వాతంత్ర ఫలాలు అందాయని ఆయన గుర్తు చేసుకున్నారు. తమ సంస్థల్లో పదివేలకు పైగా కార్మికులు సౌహార్ద్రాభావ వాతావరణంలో ఆహ్లాదకరంగా పనిచేస్తున్నారని అందుకే తాను సందర్భం వచ్చినప్పుడల్లా తన సంస్థలలో పనిచేసే కార్మికులను తన కుటుంబ సభ్యులగా ఆదరిస్తూ అభిమానిస్తూ వారితో కలిసి మెలిసి ఉంటానని ఇది తనకు తన తల్లిదండ్రుల ద్వారా వచ్చిన సుగుణమని ఆయన అన్నారు. ఇదే బాటలో తన కుటుంబ సభ్యులు కూడా పయనిస్తారు అనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవళి స్పిన్నర్స్ లో అంకితభావం తో పనిచేస్తున్న సిబ్బందికి ప్రశంసా పత్రాలు, బట్టలు, కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవళి స్పిన్నర్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వంక రాజకుమారి, డైరెక్టర్లు వంక రఘువీర్, వంక రవళి, వికాస్, వంక శ్రావ్య, వంక విక్రాంత్ రానా, వంక రాగ ,మరియు సిబ్బంది దాసిరెడ్డి రమేష్ కుమార్, శాంతయ్య రాజశేఖర్ నవబత్తుల వీరాస్వామి ఉడత సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లు ప్రారంభం

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట,పట్టణాల్లో అన్న క్యాంటీన్ లను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప శుక్రవారం ప్రారంభించారు. ఉదయం 7 గంటలకు సామర్లకోట పట్టణ ంలోని స్టేషన్ సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. అనంతరం మొదటి రోజు అందిస్తున్న ఇడ్లీ, పూరి అల్పాహారాన్ని ప్రజలకు అందజేశారు. అనంతరం పెద్దాపురం పట్టణం మున్సిపల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు అయిదు రూపాయలకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి రాత్రి 7:30 గంటలకు భోజనాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. కాగా ఈ సందర్భంగా పేదకు అందించే ఆహార విషయంలో తనవంతు సహాయంగా రూ.10వేలు విరాళాన్ని అందజేశారు. ఇంకా ఔత్సాహికులు ఎవరైనా ఉంటే సహాయం అందించేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే రాజప్ప కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల చైర్మన్, గంగిరెడ్డి అరుణ , మున్సిపల్ కమిషనర్‌లు జె రామారావు, బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ విత్తనాల వెంకట రమణ, అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్,కంటే జగదీశ్,బలుసు వాసు, వల్లూరి దొరబాబు, అందు గుల జార్జి చక్రవర్తి, తాతపూడి కృష్ణబాబు, గొల్లపల్లి కామరాజు, గోల్తి సత్యనారాయణ, ఎండి ఉబేదుల్లా, ఎండి అభీబుల్లా, మెండుం సర్రయ్య, తాతపూడి వంశీ, నిమ్మకాయల కిరణ్, జనసేన నాయకులు పిట్టా జానకి రామారావు, పెంకే వెంకటలక్ష్మి, సరోజ వాసు, మంచెం సాయి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

– ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం మహారాణి కళాశాల వద్ద సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు మరియు ట్రీ క్లియరెన్స్‌లో భాగంగా శనివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 11 కెవి బ్యాంక్ కాలనీఫీడర్‌పై, బ్యాంక్‌కాలనీ, సుధా కాలనీ, కొండయ్య పేట, జవహర్ నగర్, యానాదుల కాలనీ, పద్మనాభ కాలనీ, వడ్లమూరు,జి.రాగంపేట గ్రామ పరిశ్రమలకు, పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట ఎంపీడీవోగా శ్రీలలిత

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట ఎంపీడీవోగా డీ.శ్రీలలిత శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బధలీ లలో భాగంగా ఎన్నికల ముందు సామం ర్లకోట నుంచి తణుకు బదలీ అయిన విష యం విధితమే. ఎన్నికల నిర్వహణ పూర్తికావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి వారివారి సొంత మండలాలకు బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో సామర్లకోట ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు చేపట్టారు.

అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్‌ను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకా యల చినరాజప్ప మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజుతో కలసి శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరా జప్ప మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్నా క్యాంటిన్‌లో భాగంగా పెద్దాపురం నియోజకవర్గంలో సామర్లకోట, పెద్దాపురం పట్టణాలలో ఈ అన్నా క్యాంటిన్‌లు ప్రారంభించడం జరిగిందని, కావున పేద ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు విత్తనాల వెంకటరమణ, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఆలీఫ్ ఆలీ, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, బేదంపూడి సత్తిబాబు, పట్టణ జనసేన అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, టిడిపి నాయకులు యాళ్ళ వీరబాబు, కొల్లి రాజు, కొల్లి దుర్గాప్రసాద్, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, మున్సిపల్ డిఇ ఆదినారాయణ, ఏఇ జీవకృష్ణ ప్రసాద్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవ పురస్కార గ్రహీత శ్రీనివాస్

ఎటపాక, మేజర్ న్యూస్ : గోదావరి వరదల సమయంలో ముంపు మండలాల ప్రజల కోసం అహర్నిశలు పని చేసిన అధికారులకు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఉత్తమ సేవ పురస్కారాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గురువారం అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో ఫిషరీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొత్తపల్లి శ్రీనివాసు గోదావరి వరదల సమయంలో ఆయన చేసిన సేవలకు గాను ఉత్తమ సేవ అవార్డును గురువారం జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది. ఫిషరీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొత్తపల్లి శ్రీనివాస్‌కు ఉత్తమ సేవ అవార్డు రావడంతో తోటి ఉద్యోగులు, గుండాల గ్రామ ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు ఆయనపై ప్రశంసల వర్షాన్ని కురిపించారు.

వైభవంగా శ్రావణ శుక్రవార పూజలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట బడేలమ్మ చెరువు వద్ద గల శ్రీ దుర్గా మల్లేశ్వర సహిత నవదుర్గా ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు శుక్రవారం వైభవోపతంగా జరిగాయి. ఆలయ కార్యనిర్వాహనాధికారిణి దేవి పుత్రిక కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన విశేష పూజల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో దుర్గాదేవి కి పంచామృతాభిషేకలు నిర్వహించి నవదుర్గాలకు ఆలయ పండితులు అల్లక్కి రామం శాస్త్రి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం 10 గంటలకు ఆలయానికి విచ్చేసిన 2024 మంది ముత్తయిదువులు అయిన మహిళా భక్తులకు కనక విజయలక్ష్మి ఘనంగా హారత్తులిచ్చి, అక్షితలు చల్లి సాధారంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పద్ధతిలో ఎంపిక చేసిన ఎనిమిది మంది మహిళా భక్తులకు మంగళ స్నానాలు జరిపించి అష్టలక్ష్మి పూజలు, నవ దుర్గాల పూజలను శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు. అలాగే మధ్యాహ్నం పూజల్లో పాల్గొన్న సుమారు 5 వేల మందికి అమ్మ ఆధ్వర్యంలో పలు రకాల పిండి వంటలతో విందు కార్యక్రమం చేపట్టారు. అలాగే 316 మంది మహిళా భక్తులకు డ్రా పద్ధతిన దుర్గాదేవి పూజల్లో ఉంచిన చీరలను అందజేశారు. **– ఘనంగా దివ్య కళ్యాణ పూజలు :** మధ్యాహ్నం ఆలయంలో శ్రీ మల్లేశ్వర స్వామి, దుర్గాదేవి అమ్మవారల దివ్య కళ్యాణ పూజలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పూజ్యం మల్లిఖార్జున శర్మ సారధ్యంలో ఈ కళ్యాణ పూజలు నిర్వహించారు. దీనిలో భక్త దంపతులు మార్ని వెంకటేశ్వర రావు, వీర కుమారి, వంకా వీర్రాజు వెంకట లక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణ పూజల్లో పాల్గొన్నారు. కాగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిన రాజప్పకు అమ్మ కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నాయకులు ఘనంగా స్వాగతం పలకగా ఆయన ప్రత్యేక పూజలు చేసి ప్రసాధాన్ని స్వీకరించారు. అలాగే భీమేశ్వర ఆలయంలో ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో శ్రావణ శు క్రవారం పూజలు బాలా త్రిపుర సుందరి అమ్మవారికి చేపట్టారు.

అన్న క్యాంటీన్ పేరుతో పేదల కడుపు నింపిన ఘనత సీఎం చంద్రబాబుదే...

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ సిద్ధాంతంతో 2014-19 సంవత్సరాల మధ్యలో అన్న క్యాంటీన్ పేరుతో పేదల కడుపు నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కొవ్వూరు బస్టాండ్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఉదయం టిఫిన్ పేదలకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీ రామారావు స్థానిక రాజకీయాల్లోకి వచ్చారని, పేద ప్రజలకు తిండి బట్ట, ఇల్లు కచ్చితంగా ఉండాలి అని ఎన్టీఆర్ చెప్పేవారని ఎమ్మెల్యే అన్నారు. ఆ స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదలు ఆకలని తీర్చారని తెలిపారున్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి వచ్చి కక్షపూరితమైన రాజకీయం చేసి పేదలు కడుపు కొట్టారని అందుకే ప్రజలు పాతాళంలో తొక్కారని ఎమ్మెల్యే అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. మరలా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్న క్యాంటీన్లు ఇచ్చిన మాట ప్రకారం గా ప్రారంభించడం జరిగిందనితెలిపారు. ప్రతి పేదవాడు కడుపు నింపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయుడు చౌదరి, కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, జనసేన పార్టీ నియోజవర్గ ఇన్చార్జి టీవీ.రామారావు, సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు దేగల రాము, బిజెపి పట్టణ అధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు, పిల్లలమర్రి మురళీకృష్ణ, గారపాటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం

– రంగం సిద్ధం గ్రీన్ సిగ్నల్ ఇస్తున్న అధిష్టానం

గొల్లప్రోలు మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గంలో ముందు ముందు వివిధ పార్టీలలో కాపు నేతలకు బంపర్ ఆఫర్ కల్పిస్తున్నట్లుగా జనసేన పార్టీ వర్గాల నుండి వినిపిస్తున్న మాట. పిఠాపురంలో వైసిపి, బిజెపి, టిడిపి పార్టీ క్యాడర్ తో పాటు బలమైన కాపు సామాజికవర్గంలో రాజకీయ కుటుంబాల నుండి యువతను, రాజకీయ ఉద్దండులను జనసేన పార్టీ లోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. గొల్లప్రోలు మండలంలో ఇప్పటికే జనసేన పార్టీ నాయకులు బసా చిట్టిబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త గలుపల్లి పెద్ద బాబి, రాయవరం మాదేపల్లి శ్రీనివాసు, భవిరిశెట్టి రాంబాబు క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్నారన్న సమాచారం వినిపిస్తుంది. అలాగే పిఠాపురం రూరల్‌లో డాక్టర్ పిల్లా శ్రీధర్ చెల్లిబోయిన సతీష్, జల్లూరు వీరారెడ్డి, చక్రి లాంటి నాయకులు జనసేన పార్టీ పటిష్టకు పనిచేస్తున్నారని చెప్పాలి మరి. దీనిపై జనసేన పార్టీ అధినేత పిఠాపురం శాసనసభ్యుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయంపై కాపు సామాజిక వర్గంలో ఉద్దండులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే విద్యావంతులు, సామాజిక సేవ చేసే ఇతర కులాలలో నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ బలహీనవర్గాలలో పార్టీ పటిష్టం జరిగేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలను పార్టీలో కీలక నేతలకు జారీ చేయవచ్చు అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌కి పిఠాపురం నియోజకవర్గం సొంతం కావాలంటే ఒక సొంత ఇల్లు, సొంత బలం ఏర్పరచుకోవాలి. దీనిలో భాగంగానే పార్టీ బలోపేతానికి సంకేతాలు.

ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం

గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెంలో గల స్థానిక ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ మేనేజ్మెంట్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న పి.ఎన్.వి.వి. సత్యనారాయణకు "భారతీయ విశ్వవిద్యాలయం", కోయంబత్తూరు వారు డాక్టరేట్ ప్రధానం చేసారని కళాశాల డైరెక్టర్ డా ". ఎన్. సుగుణ రెడ్డి గారు తెలిపారు. ప్రొఫెసర్ పుచ్చకాయల ఎన్. వి.వి.సత్యనారాయణ సమర్పించిన థీసిస్ విశ్వవిద్యాలయం అధ్యాపకుడు డా. వి. రామానుజన్ పర్యవేక్షణలో అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. ఎన్. సుగుణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో జరుగుతున్న నూతన ఇన్సాల్వెన్సీ (దివాలా చట్టం) ద్వారా ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను ఎంతవరకు సాధించింది, భవిష్యత్తు అవకాశాలు ఎంతవరకు ఉన్నాయి మరియు లోటు పాటులు అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలపై తులనాత్మకంగా విశ్లేషణ గావించారని తెలిపారు. డా. సత్యనారాయణ భవిష్యత్తు తరాల వారు ఆదర్శంగా తీసుకొని మానెజ్మెంట్ విభాగంలో పరిశోధనలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఎ.విజయ భార్గవి , మానెజ్మెంట్ విభాగాధిపతి ఎం. గోవర్ధన్ రెడ్డి, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది డాక్టరేట్ తీసుకున్న పుచ్చకాయల ఎన్. వి. వి. సత్యనారాయణని అభినందించారు.



వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి గ్రామములోని గాంధీనగర్ శ్రీ కాంప్లెక్స్ బుల్లయ్య గారి తోట వద్ద కొలువుదీరిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులోను శ్రావణ శు క్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విశేష పూజా కార్యక్రమంలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు సిహెచ్ శేషాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం అభిషేకములు స్వామివారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. సాయంత్రం 6 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధి మేడపాటి చెల్లారెడ్డి. సుంకర బుల్లి చంటి మల్లిడి ఉమా వెంకట రెడ్డి తేతలి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం

గండేపల్లి, మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆర్.రాంబాబుకు ఉత్తమ సేవలకు జగ్గంపేట డివిజన్ పరిధిలో ఉత్తమ సేవా సత్కారం దక్కింది. 78వ స్వాతంత్ర దినోత్సవం పరిష్కరించుకుని రాజమండ్రి సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో జరిగిన సత్కారంలో భాగంగా సూపరిం టెండింగ్ ఇంజనీరింగ్ కె.తిలక్ కూమార్ చేతుల మీదుగా అత్యుత్తమ సేవలకు గాను గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని రాంబాబు అందుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబును జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు, మండల అధికారులు , లైన్మెన్లు, ఫీల్డ్ సిబ్బంది ఆయనను అభినందించారు.

ఉత్తమ ప్రతిభకు పురస్కారం అందుకున్న జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరిం చుకుని పెద్దాపురం డిఎల్‌పిఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెం ట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.వెంకటేష్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిం చిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ ప్రతిభ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ ఎం.బాలా మణి, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, రెడ్డి, సత్య నారాయణ, సత్య నారాయణమ్మ, సత్యనారాయణ, డివిజన్‌లోని పంచాయతీ సెక్రటరీలు వెంకటేష్‌ను అభినందించినవారిలో ఉన్నారు.

ఫిర్యాదులపై సకాలంలో స్పందించండి

– నగర పాలక సంస్థ సెక్షన్ విభాగాధిపతులతో సమావేశం కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : మీకోసం – ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే ఫిర్యాదులను నిశితంగా పరిశీలించడంతో పాటు వాటి పరిష్కారానికి సకాలంలో స్పందించాలని కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. శు క్రవారం నగరపాలక సంస్థ సెక్షన్ విభాగాధిపతులతో కమిషనర్ ప్రజా పరిష్కార ఫిర్యాదులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే వినతులను స్వీయ పరిశీలన అనంతరం మాత్రమే క్లోజ్ చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణముగా ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అర్జీలపై వెంటనే స్పందించి, తప్పనిసరిగా గడువులోపల స్పష్టమైన వివరణ అర్జీదారునకు అందించి, వీలైనంత సంతృప్తి స్థాయిని పెంపొంది చాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదులను కమ్యూనిటి, ఫైనాన్స్, నాన్ ఫైనాన్స్ ఫిర్యాదులుగా వర్గీకరించి నిర్ణీత గడువులో సత్వర పరిష్కారం చూపాలని కోరారు. సమావేశంలో నగరపాలక సంస్థ విభాగాధిపతులు పాల్గొన్నారు.